# ఏసిబికి చిక్కిన పంచాయితీరాజ్ ఏఈఈ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 30:** జగిత్యాల జిల్లా పంచాయితీరాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ కార్యాల యంలో బుధవారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఓ కాంట్రాక్టర్ వద్ద నుండి రూ.7 వేల లంచం తీసుకుంటూ పంచాయితీరాజ్ ఏఈఈ అనిల్ కుమార్ ఏసిబి అధికారులు చిక్కారు. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కోరుట్లకు చెందిన కాంట్రాక్టర్ వెంకటేశంకు చెందిన రూ.23లక్షల బిల్లుల మంజూరుకు రూ.18 వేల లంచం ఇవ్వాలని ఏఈఈ అనిల్కుమార్ డిమాండ్ చేయగా, రూ.10వేలకు ఒప్పందం కుదిరిందని, మొదటగా రూ.3 వేలు తీసుకున్న ఏఈఈ అనిల్, మిగితా రూ.7 వేలను బుధవారం తీసుకుంటుండగా ఏబిసికి చిక్కినట్లు తెలిపారు.



19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 31 జులై 2025 పేజీలు : 8

## పెండింగ్ కేసులను
# వెంటనే పరిష్కరించాలి

- గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేయాలి
- రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి.
- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 30 :** పెండింగ్ కేసులను సత్వరం పరిష్క రించాలని, గణేష్ ఉత్సవాలు ప్రశాం తంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేయా లని, రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ సంవత్సరం గడిచిన 6 నెలలో అన్ని పోలీస్ స్టేషన్లు, ఇతర కార్యాలయాల పనితీరుపై, అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై సమీక్షించిన ఎస్పీ, గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో

-2లో

## ఇందిరమ్మ ఇండ్ల పనులు
# వేగవంతం చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 30:** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటవెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్నివిధాలుగా వారిని ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లత సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం మెట్ పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ మేరకు గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు,వారి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే లేదా అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించలేకపోయినా లబ్ధిదారులను కలిసి వారి సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటు గురించి లబ్ధిదారులకు వివరించారు. పనులను వెంటవెంటనే ప్రారంభించేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అనంతరం వర్షకాలం దృశ్య గ్రామంలో శానిటేషన్ పనుల గురించి పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీసారు. సీజనల్

-2లో

## గంజాయి నిర్మూలనలో
# జిల్లా పోలీసుల పనితీరు అద్భుతం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 30:** గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీస్ చేపట్టిన చర్యలు, గంజాయి రవాణాదారులపై నిర్వహించిన ఆకస్మిక దాడులు, వారి అరెస్టులు మరియు మాదకద్రవ్యాల స్వాధీనంలో కఠిన చర్యలు తీసుకున్న జిల్లా పోలీసుల పనితీరును తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీజీపీ సందీప్ శాండిల్య ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి అట్టి నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనలో కీలక పాత్ర పోషించి వాటి రవాణాను మరియు నిల్వ మరియు వినియోగంపై నిరంతరంగా నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకున్న అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ఇంకా కఠినంగా వ్యవహరిస్తూ రానున్న రోజుల్లో గంజాయిని పూర్తి పూర్తిస్థాయిలో నిర్మూలిస్తూ గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది కృషి కృషి చేయాలని కోరారు.





# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**-అర్హులందరికీ కార్డులు అందిస్తాం**
**-కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 30 :** రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ కార్డులు అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం చొప్పదండిలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లిసత్యం తోకలసి హాజరు ఐయ్యా రు ఈ. సందర్భంగా. కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందు కునేందుకు రేషన్ కార్డు కీలకమన్నారు. జిల్లావ్యాప్తంగా 78 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు, చొప్పదండి నియోజక వర్గం నాలుగు వేల కార్డులను అందిస్తున్నామని ఉన్నారు. రానివారు మళ్లీ దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిరు పేదలకు సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాల ను అమలు చేస్తుందన్నారు. నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా నికి శ్రీకారం చుట్టామన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల కాలంలో 60,000 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 లక్షల బీమా చేస్తుందన్నారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రాబోతుందని.. గంగాధర లో డిగ్రీ కాలేజ్, రామడుగులో అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే పంట కల్లా గ్రావిటీ కాల్వల పనులు పూర్తి చేసి..నియోజకవర్గాన్ని కోనసీమ మాదిరి తీర్చిదిద్దుతామన్నారు. ఎన్నికల ప్పుడే

-2లో

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



**చురకలు విలేకరి, రాయికల్, జులై 30 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని రాయికల్ మండలం మూట పెల్లి గ్రామంలో బుధవారం సమావేశం నిర్వహించారు. మూటపెల్లి,కొత్తపేట,శివాజీ నగర్ మూడు గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో స్థానిక ఎన్నికలపై దిశానిద్దరం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు ఇమ్మనేని ప్రశాంత రావు,తాజా మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, మూటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అలుపట్ల లక్ష్మణ్, కొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షులు మాద గంగారెడ్డి, శివాజీ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం నరసయ్య, నాయకులు వేణు, చిన్న, చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్,మల్లన్న, రఘు, రాజం, సురేందర్, రాజు, శంకర్, నరసయ్య, మోక్షిద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ కాలేజీ టాపర్గా..

## ఆముదాలపల్లి విద్యార్థిని

**-డిగ్రీ పట్టా అందుకున్న వీరేల్లి హర్షిత**

**-హర్షితకు పలువురి అభినందన**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ జులై 30 :** శంకరపట్నం మండలం ఆముదాల పల్లి గ్రామానికి చెందిన వీరెల్లి తిరుపతిరెడ్డి కుమార్తె హర్షిత సి ఎం ఆర్ కాలేజ్ నుండి ఇంజనీరింగ్ డేటా సైన్స్ లో డిగ్రీ పట్టాను అందుకుంది. బుధవారం హైదరాబాదులోని సీఎంఆర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన కాన్వకేషన్ కార్యక్రమంలో హర్షితకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి పట్టాను అందజేసి అభినందించారు. కాలేజీ టాపర్ గా నిలిచిన హర్షితను పలువురు అభినందిస్తున్నారు.

## వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 30 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం నాడు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం శిక్షణలో భాగంగా అధికారులందరికీ ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తారని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. రెండు రోజుల పాటు ఈ



ప్రాక్టీస్ కొనసాగుతుందని తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలగందల్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ ప్రాక్టీస్ జరుగుతోంది.ఈ ఫైరింగ్‌లో 0.9MM పిస్టల్,AK-47 రైఫిల్ మరియు ఇతర ఫైర్ ఆర్మ్స్‌తో ప్రాక్టీస్ చేశారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని అధికారులందరూ ఈ శిక్షణలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తారని ఆయన తెలిపారు.

# పెండింగ్ కేసులను

# వెంటనే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...** పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పిలు, సి.ఐలు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్ఐలకు కేసుల దర్యాప్తు కు సంబందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ,ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. వచ్చె నెలలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్ఐలు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, భూతగాదాల విషయంలో, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని, నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని అన్నారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు అధికారుల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట, గుడుంబా, పిడిఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సంబందిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ,రఘు చంధర్, రాములు,వెంకట రమణ, డీసీఆర్బీ, ఎస్బి,ఐటీ కోర్ ,సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీ ఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ వేణు, సిఐలు,సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి, సురేష్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి తనవంతు సహకారమందిస్తా

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 30 :** రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి తనవంతు సహకారమందిస్తానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిర గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం కోసం పదిర గౌడ సంఘం ప్రతినిధులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు ఎల్లయ్య యాదవ్ మూర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో



మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ వద్దకు బుధవారం వెళ్లగా ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చి సంతృప్తి పర్చారు. అదేవిధంగా పదిర గ్రామానికి చెందిన అపార్ట్మెంట్ కాంట్రాక్టర్ కుంభాల సుధాకర్ రెడ్డి తన వంతుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 50000/- రూపాయల నగదు విరాళాన్ని అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హైదరాబాద్ లోని వారి నివాసంలో గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడు, , ఉపాధ్యక్షులు చెట్కూరి ఆంజనేయులు గౌడ్, , ప్రతినిధులు చిన్నన్నగౌడ్, , జవాజి సత్యం గౌడ్ , జవాజి మహేందర్ గౌడ్ , కోల రంగయ్య గౌడ్, , వెంకటస్వామిగౌడ్ కలిశారు.

## వరంగల్ సమావేశంలో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీను బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 30 :** పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మరియు ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల వారీగా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల్లో పార్టీ సంఘటన, రాబోయే ఎన్నికల ప్రణాళికలు, ప్రభుత్వ సామినేటెడ్ పదవుల భర్తీపై చర్చ జరిగింది. ఇందులో భాగంగా ఉమ్మడి



వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , టిపిసిసి ఉపాధ్యక్షులు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ చిట్ల సత్యనారాయణ తో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**మొదటి పేజీ తరువాయి...**నిరంతరం స్కూళ్లు, హాస్టళ్ళు, అంగన్వాడి కేంద్రాలను సందర్శిస్తూ.. విద్యార్థులకు ఇబ్బంది రాకుండా చూస్తున్నందుకు కలెక్టర్ ను అభినందించారు.అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, పలువురికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**-అధికారులు అవసరమైన చర్యలు**
**-48 వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్**



**జగిత్యాల టౌన్, జూలై, 30 :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండలని అధికారులు వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని 48 వ వార్డ్ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ కోరారు. అనంతం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాన కాలంలో మలేరియా, అతిసారా మెదడువాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. పరిసరాలను పరిశుద్ధ పాటిస్తే వ్యాధులను అరికట్టచన్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్నచోట ఎప్పటి కప్పుడే శుభ్రం చేయాలని సూచించారు. ఎక్కువ నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధి వ్యాప్తి చెందే దోమలు ఎక్కువగా ఉంటాయి. మురికి కాల్వలను శుభ్రపరచాలని ప్లాస్టిక్ ను నిరోధించాలని బ్లీచింగ్ ఫార్మింగ్ చేపట్టాలని కోరారు. శుభ్రమైన ఆరని తీసుకోవాలని ఆకుకూరలు కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని బాగా ఉడికిన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఎక్కువగా వ్యాధులు ప్రభాలె ప్రాంతాల్లో గుర్తించి వైద్య శిబి రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయ%శీ%తో పనిచేసి సీజనల్ వ్యాధులు సీజనల్ వ్యాధులకు చర్యలు తీసుకోవాలన్నారు.

# నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్‌లో స్టూడెంట్స్ కౌన్సిల్ ఎన్నికలు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూలై 30 :** నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్, మెట్ పల్లి యందు భారత దేశ ప్రజాస్వామ్య సార్వత్రిక ఎన్నికలను తలపించే విధంగా,విద్యార్థులలో ప్రజా స్వామ్య పద్ధతి,ఓటు హక్కు విలువ, నాయకత్వ లక్షణాలు తదితర అంశాల పై అవగాహన మరియు చైతన్యాన్ని పెంపొందించేందుకు స్కూల్ స్టూడెంట్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ జరగడం జరిగింది.ఈ ఎన్నికల్లో విద్యార్థులే అభ్యర్థులుగా నిలబడి, అదే విధంగా విద్యార్థులే ఓటర్లుగా పాల్గొని ప్రజాస్వామ్య పద్ధతి లో ఎన్నికల ప్రక్రియను అనుసరిం చారు. నామినేషన్ల నుండి ప్రచారం వరకు,ఓటింగ్, ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్ని కల ప్రక్రియను అనుభవిస్తూ విద్యార్థులు అనుభవాత్మ కంగా నేర్చుకున్నారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో ఎంతో నిష్పక్షపాతంగా,శాంతియుతంగా నిర్వహించబడింది.విద్యార్థులలో నాయకత్వం,బాధ్యత,నిర్ణయం తీసుకునే సామర్థ్యం వంటి గుణాల పరిపుష్టికి ఈ కార్యక్రమం దోహదపడింది.ఈ సందర్భంగా నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ఫౌండర్ & ప్రిన్సిపాల్ వి బి మహర్షి మాట్లాడుతూ,"ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్తు లో ఉత్తమ సమాజ పౌరులుగా తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ వీ బి మహర్షి నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ఫౌండర్ & ప్రిన్సిపాల్, హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి మద్దిరాల అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ పనిముట్ల రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**-ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (30) :** రాయితీ పై వ్యవసాయ పనిముట్ల రైతులు దరఖాస్తు చేసు కోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. బుధవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని వ్యవసాయ కార్యలయం లో ఎఓ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రికరణ(ఎస్ ఎం ఎం) పథకం కింద రైతులకి రాయితీపైన వ్యవసాయ పనిముట్లను అందజేయ నున్నారని,ఈ పథకానికి సన్నకారు, చిన్న, మహిళా రైతులు అర్హులు.సన్న, చిన్న కారు రైతులకి 40% సబ్సిడీ, ఎస్సీ ఎస్టీ రైతులకు 50% సబ్సిడీ పైన ఈ వ్యవసాయ పనిముట్లను అందించ నున్నారన్నారు.తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలో సైతం యంత్రాలు కొనుగోలు చేసి రైతులు ఈ పథకంలో దరఖాస్తుచేసుకున్నట్లయితే 50% రాయితీపైన యంత్రాలు పొందవచ్చు నని,కావలసిన రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో గాని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు వేదికల్లోగాని దరఖాస్తు చేసుకోవా లన్నారు.పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,అప్లికేషన్ ఫారం, ట్రాక్టర్‌తో నడుపు యంత్రాలకి సంబంధిత పత్రలు దరాకస్తు చేసుకోవలన్నారు. ట్రాక్టర్ ద్వారా నడిచే యంత్రాలు-11,పవర్ వీడర్ -1,బ్యాటరీ స్ప్రేయర్154,పవర్ స్ప్రేయర్ -25,సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్-2,బ్రష్ కట్టర్-2,రోటావేటర్ - 09,పవర్ టిల్లర్- 01,స్ట్రా బేలర్స్- 02 లు రాయితీ అందుబాటులో ఉన్న యంత్రాలకు దరకాస్తులు చేసుకోవలని ఎఓ పెర్కోన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాకి పాలాభిషేకం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బా గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామనికీ చెందిన మలుకుల లక్ష్మి , దాతర్క వనిత షరీఫ్ లబ్ధిదారులు మాట్లాడుతూ మేము మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత బిల్లు మంగళవారం ఖాతాలో జమ చేసినందుకు, అలాగేమా పేదింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి,మంత్రులకు,కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగరావు, రాష్ట్ర పీసీసీ నాయకులు కృష్ణారావు ధన్యవాదాలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, మాజీ ఎంపీటీసీ శాంత జీవన్, మాజీ ఉపసర్పంచ్ బూస రాజేశ్వర్, తేలు రమేష్, దుద్దుల లింగన్న, జానశంకర్,పుప్పాల శ్రీనివాస్, మాజీ వి డి సి చైర్మన్ బైన నడిపి మల్లయ్య, సిహెచ్ నరేష్, గోపు రాజేందర్, తేలు నర్సయ్య, కంఠం ఏసుదాసు ,శోభన్, ఇప్ప లింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

**-బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అల్లె వెంకటేష్ యాదవ్**



**చురకలు విలేకరి ఎండపల్లి జులై 30 :** కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ మాట ప్రకారంగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ యువజన విభాగం ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం బీసీలను మభ్యపెడుతూ, కాలయాపన చేస్తూ, పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహించే కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. పారదర్శకత లేకుండా లోప భూయిష్టంగా కులగణన చేయించి, హడావుడిగా అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా ఆర్డినెన్స్ తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని తెలిసి కూడా ఆర్డినెన్స్ తీసుకొచ్చి మరోసారి బీసీలను ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఇతర రాజకీయ పార్టీలపై నెపం నెట్టకుండా, బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి, స్పష్టత నిచ్చినాకనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.

# ముత్యంపేట్ సొసైటీని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూలై 30 :** ముత్యంపేట్ గ్రామంలో జరిగిన ఉదంతం రాజకీయ వాతావరణాన్ని కదిలించింది. ఇబ్రహీంపట్నం మండలంలో కొంతమంది రైతులు ఎరువుల కొరత ఉందని, రైతులు గంటల కొద్దీ లైన్లలో నిలబడి ఉన్నా ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారనే ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా స్పందించారు.ఈ విషయమై ముత్యంపేట్ సొసైటీని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు, అక్కడి రైతులతో మాట్లాడి వాస్తవ పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇది పూర్తిగా అసత్య ప్రచారం. ముత్యంపేట సొసైటీ లో ఎలాంటి యూరియా షార్టేజ్ లేదు. రైతులకు ఎకరానికి రెండు బస్తాలు అందుతున్నాయి. ఇక్కడ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడటం లేదు" అని స్పష్టం చేశారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన జువ్వడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి ,జూలై 30 :** పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఈరోజు సందర్శించారు ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అన్ని వసతులు కల్పిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించడానికి నూతన మెనూ అమలు లోకి తెచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టిలింగం అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఉన్నారు.

# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు నిధులు విడుదల

**-లబ్ధిదారుల ఖాతాలలోకీ జమవుతున్న డబ్బులు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (30) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో ఉన్న ఇళ్లకు దశలవారీగా నిధులు విడుదల చేస్తున్నారు. లబ్దిదారుల ఖాతా ల్లో డబ్బులు జమవుతున్నాయని ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి. గ్రామంలో 38 మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, పరిశీలించిన సభ్యులు ఇందులో 20 ఇల్లు నిర్మిస్తున్నారని తెలిపారు.



లబ్ధిదారుల ఇంటి నిర్మాణంలో వారికీ కావాల్సిన ఇసుక, ఇటుక, మట్టి, సిమెంట్, ఐరన్‌వంటి ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే వాటి వినియోగం కోసం వారిని అడిగితెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం లబ్ధిదారులకు ఏదైనా ఇబ్బం దులు ఉంటే వారి దృష్టికి తీసుకరల న్నారు. కోంత మంది లబ్దిదారులకు 1 లక్ష రూపాయలు వారి ఖాతాలలో డబ్బులు జమైనట్లు తెలిపారు. కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో గ్రామాల్లోని పేదల కు ఒక్క ఇల్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కోరుట్ల ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సహకారంతో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణంలో దశల వారిగా లబ్ధిదారులకు నిధులు విడుదల కావడం పట్ల లబ్దిదారులు సంతోషంగా ఉన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి పెంట లింబద్రి, మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్రి ముత్యం, నాంపల్లి వెంకటాద్రి, తరి రామనుజం, తోపారపు హరీష్, గుడ్ల అశోక్, న్యావనంది రమేష్ ,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 30 :**

వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం, పారదర్శక, వేగవంతమైన సేవలు కొనసాగించడం విద్యుత్ సంస్థకు అత్యంత ప్రాధాన్యత అంశాలని జగిత్యాల జిల్లా ఎన్పీడీసిఎల్ ఎస్ఈ సుదర్శనం పేర్కొన్నారు. మెట్లచిట్టాపూర్ సబ్స్టేషన్ లో రూ.85 లక్షలతో ఏర్పాటుచేసిన అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సబ్ స్టేషన్లకు రెండవ ప్రత్యామ్నాయ 33కేవీ అంతర్గత లైన్లు నిర్మాణం చేస్తున్నామని అందులో దాదాపు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. ప్రతికూల



వాతావరణ పరిస్థితుల్లో సైతం అత్యంత తక్కువ సమయంలో రెండవ లైన్ నుండి విద్యుత్ సరఫరా పునరుద్ధరి స్తామని తెలిపారు. రైతులు మోటారు పంపుసెట్లకు కెపాసిటర్‌లు బిగించుకొని ఓవర్ లోడ్, లో ఓల్టేజ్ సమస్యలు అధిగమించవచ్చని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా రక్షించుకోవచ్చని, అందుకు రైతులు సహకారం అందిం చాలని కోరారు. వినాయక విగ్రహాల శోభాయాత్ర మార్గంలో అధికారులు ముందస్తుగా సర్వే నిర్వహించి ఎత్తు తక్కువగా ఉన్న లైన్ లను గుర్తించి కొత్త స్తంభాలు అమర్చి, ప్రమాదాలను నివారించాలని సూచించారు. అనంతరం మెట్ల చిట్టాపూర్ సబ్ స్టేషన్ ఆవరణలో ఎస్ఈ సుదర్శనం ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది వన మహో త్సవంలో భాగంగా సుమారు 25 మొక్కలు నాటారు. మిగతా అన్ని సబ్ స్టేషన్లలో కనీసం 45 చొప్పున మొక్కలు నాటాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. లైన్ల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు మాత్రమే ఎప్పటికప్పుడు తొలగించాలని, కానీ చెట్టుకు నష్టం కల్గించినట్లయితే చర్యలు తప్పవని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి డీఈ మధుసూదన్, డీఈ ఎమ్మార్టీ గోపికృష్ణ, డీఈ టెక్నికల్ గంగారాం, ఏడీఈలు మనోహర్, రాజు, ఏఈలు అజయ్, రహీం, ప్రజా ప్రతి నిధులు శేఖర్ రెడ్డి, ఆకుల రాజరెడ్డి, గ్రామ కార్యదర్శి దివ్య, విద్యుత్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం

**-పర్యావరణాన్ని రక్షిద్దాం**
**-కోరుట్ల తహసీల్దార్ కృష్ణచైతన్య**

**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 30 :** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య పిలుపు నిచ్చారు. జరగబోయే వినాయక చవితిని పురస్కరించుకుని ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నదులు, చెరువులలో నిమజ్జనం చేయడంవల్ల నీటి కాలుష్యం ,జలజీవుల మృతికి, మానవ ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. పర్యావరణ సమతూల్యతను కాపాడటమే కాదు, కుమ్మరి వృత్తికి ఉత్సాహాన్ని కలిగించడంలో భాగ స్వామ్యం కావాలని ప్రజలను కోరారు. పర్యావరణ సమతూల్యతకు



ప్రతి ఒక్కరు కంకణ బద్ధులు కావాలని తహసిల్దార్ కృష్ణ చైతన్య పిలుపు నిచ్చారు. కెమికల్ కలర్‌తో పూతపూయ బడిన విగ్రహాలను ఉపయోగించవద్దని ఆయన హితవు పలికారు. వాటి వల్ల పర్యావరణానికి నష్టం కలుగడంతో పాటు, విగ్రహ తయారీ కేంద్రాల వద్ద జీవించే ప్రజలకు శ్వాస సంబంధిత అనారోగ్యా లు ఏర్పడే ప్రమాదం ఉందని వివరించారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన ధర్మారం, వెల్గటూర్ మండలాల నాయకులు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్, ధర్మారం మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు, తదితర నాయకులు తమ అనుచరుల తో బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి అడ్లూరి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. భారీఎత్తున నాయకు ల చేరికతో ఈ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు లభిస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పాలనకు ఆకర్షతులై ప్రజల ఆశయాలను నెరవేర్చేం దుకు పార్టీతో కలిసి పని చేస్తా మని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షేక్ మహమ్మద్ తల్లిని పరామర్శించినజువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి,మెట్టుపల్లి జూలై 30 :** పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ మొహమ్మద్ తల్లి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందు తూ ఉండగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు షేక్ మహ్మద్ ఇంట్లో ఆయన తల్లిని పరామర్శించారు జువ్వాడి కృష్ణారావు వెంట మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి షేక్ మహమ్మద్ తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, రాయికల్, జులై 30 :** రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొలిశెట్టి గంగారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోమ వెంకటేష్, సుందరగిరి గంగాధర్, దుంపల నర్సిరెడ్డి, నీలి మహేందర్, షేక్ ఇస్మాయిల్, షేక్ మలికూ, దిండిగాల రామస్వామి, మాధ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయునికి పరామర్శ



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 30 :** కోరుట్ల పట్టణానికి చెందిన పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ అనారోగ్యం పాలై ఇటీవలే ఆసుపత్రి నుండి ఇంటికి రాగా బుధవారం తెలిసి తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేటభాస్కర్ అలీ నవాబ్ ను పరామర్శించారు. జేఏసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మున్నురు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు అల్లే రాము, పాత్రికేయులు షేక్ రహీం, వనతడుపుల నాగరాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ ఆలీ నవాబ్‌ను పరామర్శించి ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## అందుబాటులో రాయితీ వ్యవసాయ పనిముట్లు

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 30 :** ధర్మపురి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజకుమార్ తెలిపారు. అవసరం ఉన్న రైతుల నుండి దరఖాస్తులను తీసుకుంటున్నామని తెలిపారు. సన్న, చిన్నకారు రైతులకు 40శాతం రాయితీ, ఎస్సీ ,ఎస్టీ రైతులకు 50శాతం రాయితీ పై న అందిస్తామని పేర్కొన్నారు. సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ - 3, బ్రష్ కట్టర్ - 3, పవర్ టిల్లర్ - 2, రోటవేటర్స్ - 10, స్ట్రా బేలర్ (గడ్డి కట్టలు కట్టు యంత్రం) - 2, బ్యాటరీ స్ప్రేయర్స్ - 185, పవర్ స్ప్రేయర్స్ - 31, పవర్ వీడర్ - 1, కేజీ వీల్స్ /కల్టివేటర్/ డిస్క్ హ్యారో/ రోటో పడ్లర్/ ఎం బి ప్లవ్ - 13, బండ్ ఫార్మర్ - 1అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన రైతులు మండల వ్యసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సరస్వతి గోవిందరాజుల ఆరాధనోత్సవం

**-శ్రీ గోవిందరాజులు గడిపిన గది ఆధునీకరణ విగ్రహ ఆవిష్కరణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 30 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సధనములో శ్రీ సరస్వతి గోవిందరాజుల ఆరాదనోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా బుధవారం శ్రీ సరస్వతి గోవిందరాజుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ గోవిందరాజులు గడిపిన గదిని ఆధుని కరించి అందులో అయన విగ్రహాన్ని పద్మ పీఠం మీద ఏర్పాటుచేసి భక్తుల సమక్షంలో గ్రామ పురోహితులు రాచర్ల దయానంద్‌శర్మ సత్సంగ సధనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి నగుబోతు శ్రీ నివాస్ గుప్తా , బాల లక్ష్మి,కూర హన్మండ్లు,పుష్పల దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆవిష్కరించారు, శ్రీ సరస్వతి గోవిందరాజులు వాడిన తాళం తబుల,హార్మోణీ,తాంబూరా ఆయన రాసి ముద్రించిన పుస్తకాలు ఆయన జ్ఞాపకార్థం అందులో మ్యూజియంలాగా గదిని చూడ ముచ్చట గా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సత్సంగ సధనం ప్రతినిధులు రామ్ రెడ్డి,బొందుగుల మార్కండేయ గుప్తా ,లక్ష్మి నారాయణ గుప్తా, రాము గుప్తా , మేగి నరసయ్య,బండారి బాల్రెడ్డి, పోతు ఆంజనేయులు,ద్యాప దేవయ్య, అనంతరెడ్డి,వనం రమేష్,గాజుల దాసు, ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల భక్తులు మహిళల భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్రహ్మచారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ సరస్వతి గోవిందరాజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాలలో 1008 సత్సంగాలు ఏర్పాటు చేసి ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించారన్నారు. అందులో భాగంగానే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట గ్రామ శివారులో ఆరు దశాబ్దాల క్రితం సత్సంగ సదనం (భక్త సంఘం) ఏర్పాటు చేశారనన్నారు.నాటి నుండి నేటి వరకు హరే రామ నామ సంకీర్తన నిర్వహిస్తున్నమన్నారు.దీనితోపాటు వివిధ రాష్ట్రాల్లో సప్తపురులలో నామ స్మరణ సత్సంగ భవనాలను నిర్మించు కోవడం జరిగిందన్నారు.భక్త సంఘంలో ప్రతిరోజు హరే రామ నామస్మరణతో పాటు ఆయా మాసాలలో విశేష కార్యక్రమాలు కార్తీక మాసంలో ఆధ్యాత్మిక వేద పండితులతో సప్తాహలు అన్నదాన కార్యాక్రామాలు అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తకోటికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**-హుజురాబాద్‌లో ఒక రోజు వర్క్ షాప్‌ను విజయవంతం చేయండి**

**-తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ పిలుపు**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూలై 30 :** మజ్లీస్ తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 9,10వ తేదీల్లో నిర్వహించే ఒక రోజు ఆధ్యాత్మిక సదస్సు (క్రియాశీలక వర్క్ షాపును) విజయవంతం చేయాలని తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియొద్దీన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు.హుజురాబాద్ పట్టణంలోని జామియా మస్జిద్ ఆవరణలో ఈఆధ్యాత్మిక సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరిం చారు.ఈసందర్భంగా ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను ఇస్లాం నుంచి తప్పుదారి పట్టించి,ముస్లిం విద్యావంతు లను ప్రలోభాల గురిచేసే ఇస్లాం వ్యతిరేక వర్గాల నుంచి మేల్కొకోల పడనికి, ముస్లిం సమాజాన్ని అప్రమత్తం చేయడానికి,ఈమాన్ విశ్వాసాన్ని సురక్షితంగా ఉంచడానికి ఈ వర్క్ షాపు ఎంతో దోహదపడుతుందని వివరించారు.ఇస్లాంలో ప్రవక్తల పరంపర ముగింపు..ముస్లిం యువత మేలుకొలుపు అనే అంశంపై వర్క్‌షాప్ ను, ఆగస్టు 9వ తేదీ శనివారం సాయంత్రం అసర్ నమాజ్ నుంచి మొదలై ఆగస్టు10వ తేదీ ఆదివారం ఇషా నమాజ్ వరకు కార్యక్రమం హుజురాబాద్ జామియా మస్జిద్ లో నిర్వహించబడుతుందన్నారు.ఈ వర్క్‌షాప్‌లో,ప్రస్తుత యుగంలో విశ్వాసాన్ని ప్రేరేపించే ప్రలోభాలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా ఫిత్నా ఖాదియానీ, ఫిత్నా షకిలిత్, ఫిత్నా ఫయాజిత్, ఫిత్నా గోహర్ షాహి, ఫిత్నా ముంకరీన్ హదీస్, ఫిత్నా ఇంజనీర్ మహమ్మద్ అలీ మీర్జా అనే వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా, ప్రస్తుత సమాజంలో ఇస్లాం పేరుమీద చేస్తున్న ఇస్లాం వ్యతిరేక దురాఘతాలను ముస్లిం సమాజానికి,యువతకు, విద్యావంతుల కు కూలంకషంగా వివరించడానికి ఈ వర్క్ షాపును ప్రత్యేకంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల్లో మతభ్రష్టత్వం గురించి మాట్లాడే ప్రముఖ పండితులు ఈ మతభ్రష్ట ప్రలోభాల నుండి తమ విశ్వాసాన్ని ముస్లింలు ఎలా కాపాడు కోవాలో పూర్తిస్థాయిలో వివరిస్తార న్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండవసారి హుజురాబాద్ వేదికగా ఈబృహత్తర అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ముఫ్తీ ఖియాస్ తెలిపారు.ముస్లింల విశ్వాసాలను రక్షించడం,ప్రలోభాలకు గురై ఈమాన్ నుంచి ముస్లింలు ఏవిధంగా వైదొలు గుతున్నారో.. ప్రజలకు తెలియజేయడం ఈ వర్క్ షాప్ ముఖ్యఉద్దేశమన్నారు. మజ్లిస్ తహాఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ కమిటీ,ముస్లిం సోదరులం దరూ,ముఖ్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని జమ్మికుంట,హుజురాబాద్, వీనవంక,చల్లూర్,శంకరపట్నం, ఎల్కతుర్తి,ఇల్లందకుంట,సైదాపూర్, చిగురుమామిడి హుస్నాబాద్ ప్రాంత ముస్లిం ఉపాధ్యాయులు, విద్యావం తులైన యువకులు, ఐటి, ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, మీ విశ్వాసం, ప్రస్తుత, భవిష్యత్ తరాల ఈమాన్ ను, ఇస్లాంను పరిరక్షించే ఈ బృహత్తర యజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయవల సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు హాఫిజ్ అహ్మద్ హిష్ఫి, కలీమ్ షరీఫ్, అబ్దుల్ రాఫె, తౌహీద్, మౌలాన షేక్ నయిమ్ హుస్సామి ముఫ్తి షాకిరోద్దీన్,హాఫిజ్ ఇమ్రాన్ బేగ్, హాఫిజ్ ఫహీం,మౌలాన సోహెల్,మౌలాన నజీర్ ఖురేషి,మౌల్వీ ఫయాజ్ పాల్గొన్నారు.

# తహసీల్దారమ్మ ,,,,మా కుటుంబాన్ని ఆదుకోండి





**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట జూలై 30 :** రెక్కాడుతే గాని డొక్కాడని కడు మున్నూరు కాపు నిరుపేద కుటుంబం వారిది ఒక్కగానొక్క 50 సంవత్సరాల చెట్టంత ఎదిగిన కొడుకు చేయికందుతాడనుకోగా షుగర్ వ్యాధికి గురై కుడికాలు మోకాలు వరకు తీసివేయాల్సిన పరిస్థితులేర్పడి మంచం పట్టగా ఆ కుటుంబానికి జీవగంజిగా ఉపయోగపడుతున్న వీఆర్ఏ ఉద్యోగం చేస్తున్న తండ్రి నెల రోజుల క్రితం యాక్సిడెంట్‌కు గురై ఆస్పత్రిపాల య్యాడు.షుగర్ వ్యాధితో కొడుకు కాలు యాక్సిడెంట్‌లో భర్త కాలు కోల్పోయి ఆ తల్లి హృదయం తల్లడిల్లి పోతుంది తన దీన పరిస్థితి గురించి చెప్పుకుందా మంటే గొంతు పెగలడం లేదు మాట రావటం లేదు.ముల్లే నక్కపై తాటి పండు రాలిన చందంగా ఇటీవల మనుమడు యాక్సిడెంట్ గురై కాలు విరిగి ఖర్చుల పాలయ్యారు.కూలినాలీ చేసుకుని కుటుంబాన్ని పోషించుకుం దామంటే ఈ మూడు సంఘటనల షాక్ కు గురై శక్తీ ని కోల్పోయింది ఆమెకు శరీరం సహకరించడం లేదు, దీనికి తోడు ఆమే తిండికూడా సక్రమంగా తినడం లేదు.

## మానవత్వాన్ని చాటుకున్న ఉమ్మడి గర్జనపల్లి యువకులు

**-రూ.36342 నగదు,25 కిలోల బియ్యం వితరణ**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట జూలై 30 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన జోగుల మనోహర్ అనే యువకుడు మతిస్థిమితం లేక ప్రమాదవశాత్తు ఇటీవల చనిపోయాడు. ఆయన యొక్క కుటుంబం అమ్మానాన్నలు కటిక పేదరికంలో ఉన్నారని గమనించిన గ్రామ యువకులు ఆ కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలని చెప్పి అతని తల్లి కూడా అదే మాదిరిగా మతిస్థిమితం లేకుండా ఉంది. తన యొక్క తమ్ముడు కూడా గతంలో మతిస్థిమితం లేకుండా అనారోగ్యంకు గురై చనిపోయాడు. మనోహర్ కూడా గత కొన్ని రోజుల నుంచి మానసిక స్థితి బాగా లేక వివిధ గ్రామాలు తిరుగుతూ అనారోగ్యం గురయ్యాడు. ఇటీవలే స్వగ్రామం వచ్చిన మనోహర్ పంట పొలంలో పడి చనిపోయాడు. ఒకవైపు భార్య పరిస్థితి ఇలా ఉంటే చిన్న కుమారుని మరణం మళ్ళీ పెద్ద కుమారుని మరణంతో వృద్ధాప్యంలో ఉన్న తండ్రి దిక్కు లేనివాడయ్యాడు. ఈ యొక్క తండ్రి చంద్రయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ఉమ్మడి గర్జనపల్లి (జవహర్లాల్ నాయక్ తండా గ్రామం, సీతారాం నాయక్ తండా గ్రామం, మరియు గర్జన పల్లి) గ్రామ యువకులు నడుం బిగించారు. అందరూ కలిసి ఒక్కటై వారి కుటుంబానికి తోడుగా ఆర్థిక చేయూత నివ్వాలని చెప్పి తలో కొంత పోగు చేసి రూ.36342/- నగదును జమ చేసి అదే విధంగా 25 కిలోల బియ్యాన్ని పోగుచేసి వారి యొక్క మన తండ్రి గారికి తల్లికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గజ్జెల ప్రశాంత్, అజ్మీరా నవీన్, నగరపు దేవేందర్, చిన్నం దేవేష్, ఎలగందుల చిరంజీవి, జోగుల నరేష్, జోగుల కాంతయ్య మంజుల, అజ్మీరా గణేష్, వినయ్, తిరుపతి, న్యాత మోహన్, చంద్రయ్య, నవత తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ వైస్ చైర్మన్ సభ్యులకు సన్మానాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 30 :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై నాల రాజు మరియు వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య తోపాటు సభ్యుల పలువురు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కోలేటి మారుతి, సూర సమ్మయ్య, రెబల్ రాజు, మతిన్ ఖాన్, రజక సంఘం నాయకులు జంగేపల్లి సతీష్ జంగేపల్లి శ్రీనివాస్ జంగేపల్లి తిరుపతి మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏపీ డి ఘనంగా సన్మానించారు. ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, రామగుండం మున్సిపల్ మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సాన రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, బొజ్జ రాజాసాగర్ జబ్బరా?న్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి రంగు సత్యం, ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మరియు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,అలాగే సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి, పెద్దంపేట మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు, ముత్తారం మాజీ జడ్పీ జడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్, వ్యవసాయ పరపతి సంఘం కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ సాబీర్, తోపాటు సింగరేణి కార్మికుడు కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకుడు మతిన్ ఖాన్ తదితరులు భాస్కరరావు, మూసుకుల సురేందర్ రెడ్డి, పుల్లెల సతీష్, ఆ రెల్లి శ్రీనివాస్, సిద్ధం మురళీకృష్ణ, జాగిరి సమ్మయ్య ప్రవీణ్ కుమార్ నాయక్ సురేందర్ రెడ్డి పలువురి ఘనంగా సన్మానించారు.

# ఆగస్టు 2న చేలో ఢిల్లీ విజయవంతం చేయండి

## -రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్

**చురకలు ప్రతినిధి,వరంగల్ జూలై 30 :** రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర లీగల్సేల్ అధికార ప్రతినిధి వేముల రమేష్, వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు.బుధ వారం బార్ అసోసియేషన్ హల్ లో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 2న న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ ఏ ఐ సి సి లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ సింఘ్వి ఆధ్వర్యంలో




జరగనున్న రాజ్యాంగ సవాళ్లుపై జాతీయ సదస్సును విజయవంతం చేయాలనీ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గ,తో పాటు అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హాజరు కానున్నారని అందుకు గాను తెలంగాణ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా నుండి న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కోకొండ రమేష్, రాష్ట్ర కన్వీనర్లు ముదసిర్ అహ్మద్ కయ్యుమ్,పోషిని రవీందర్, రాజోజు వేణుగోపాల్,కునూరు రంజిత్ గౌడ్, రాష్ట్ర వైస్ చైర్మన్లు నల్ల మహాత్మా, తోట రాజ్ కుమార్, నిమ్మని శేఖర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్,తో పాటు సీనియర్ నాయకులు పసుల యాక స్వామి,, గునిగంటి శ్రీనివాస్, రఘుపతి, హరి హర కుమార్, అరుణ్ ప్రసాద్, సూరం నరసింహ స్వామి, దయాన్ శ్రీనివాసన్, శ్రీనాథ్, గంప వినోద్ కుమార్, మహేందర్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతుల సమస్యలు తీరుస్తా

## -కమాన్‌పూర్ ఎఎంసి చైర్మన్ వైనాల రాజు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 30 :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతాంగ సమస్యలు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారం తో తీరుస్తానని కమాన్ పూర్ ఏఎంసి చైర్మన్ వైనాల రాజు అన్నారు. బుధ వారం కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య డైరెక్టర్లు గుమ్మడి వెంకన్న రఫీకు గట్టయ్య ప్రవీణ్ కుమార్ పుల్లెల సతీష్ ఆర్ ఎల్ శ్రీనివాస్



ముసుగుల సురేందర్ రెడ్డి జాగిరి సమ్మయ్య సిద్ధ మురళీకృష్ణ బి బుచ్చారావు గుండా భాస్కర్ సురభి జగన్ మోహన్ రావు ఇనగంటి భాస్కరరావు మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. దీనికిగాను ఏఎంసీ పరిధిలోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం ,మండలాల నుండి ఎంపికైన డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు హాజర య్యారు.ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ... మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రైతాంగానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తానని అన్నారు. రైతులకు అందుబాటులో ఎరువులు అందేలా చూస్తానని అన్నారు. అలాగే రైతుల వార్డులు సకాలంలో కొనుగోలు చేసేలా చేస్తానని అన్నారు.అలాగే మార్కెట్ కమిటీకి కార్యాలయంతో పాటు వ్యవసాయ గిడ్డంగి ఏర్పాటు అయ్యేలా చూస్తామని అన్నారు.ఈ ప్రమాణ స్వీకారంలో మాజీ ఎంపీపీ కోలేటి మారుతి,తొట్ల తిరుపతి యాదవ్, సాన రామకృష్ణారెడ్డి, రమణ కుమార్ రెడ్డి, నల్లవెల్లి శంకర్, కటకం రవీందర్, పిల్లి రాజు,తోకరి అశోక్,చొప్పరి శేఖర్, భాద్రపు శంకర్,రెబల్ రాజు,గంట వెంకటరమణారెడ్డి సదానందం,హర్ష ఎల్లయ్య, ముసుకుల సురేందర్ రెడ్డి, లల్లు, పిడుగు శంకర్ మథిన్ ఖాన్, పిడుగు శంకర్ వడ్లకొండ శంకర్ వడ్లకొండ మల్లయ్య పాల్గొన్నారు.

# నేడే వెల్గటూర్ ఎంపీడీఓ పదవీవిరమణ

**చురకలు, విలేఖరి,వెల్గటూర్,జులై 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి ఉమ్మడి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి జక్కుల శ్రీనివాస్ గురువారం పదవీవిరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఎండపల్లి జె పి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్,జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పై అవగాహన



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 30 :** ధర్మపురి పట్టణంలోని 6వ వార్డు లో 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా బుధవారం సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు. డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ డాక్టర్, అస్మా తరుణం,ఎంఓ మామిడి వినయ్, సిహెచ్ఓ శ్రీనివాస్, సతీష్, మున్సిపల్ మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఈఈ మహేష్ , వార్డ్ ఆఫీసర్స్, టీఎంసీ మెప్మా సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు ఆర్థిక సహాయం అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 30 :** అనారోగ్య కారణాలు, ఇల్లు లేకుండా, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేద ఒంటరి మహిళలకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సహాయం అందజేసి భరోసానిచ్చారు. ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన తస్లీమా అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను పోషించడం ఇబ్బందిగా ఉందని, ఇల్లంతకుంట మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అనంతలక్ష్మి అనే మహిళ కంటి సమస్యలతో బాధ పడుతూ, పిల్లల పోషణ, తదితర ఇబ్బందులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను కలిసి తమకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.మానవతా హృదయంతో స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన తస్లీమా కు 20వేల రూపాయలు, ఇల్లంతకుంట మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన అనంతలక్ష్మి కి 10 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# శ్రీ ఆదివారా స్వామి జయంతి ఉత్సవాలకు తరలిరండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 30 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలి రావాలి అని ఆలయ ఈవో కాంత రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కల్వకుంట్ల వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం శ్రీ ఆది వరహాస్వామి ప్రాంగణంలో స్వామివారి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీ ఆదివార స్వామి జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జయంతి ఉత్సవాలకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణలోని నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయంతో చేయాలని కోరారు. మూడు రోజులపాటు నిత్యభిషేకం ఆది వరహా హవనము మరియు భూ ఆదివారహ స్వామి వారి కల్యాణోత్సవం వివిధ కార్యక్రమాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామానుజ, కల్వల సంతు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా సయ్యద్ సయీద్ అన్వర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 30 :** కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సయీద్ అన్వర్ను నియమిస్తూ పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే నియామక ఉత్తర్వులను అందజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేసిన వైనాల రాజు ను ఇటీవలే కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఖాళీ ఏర్పడింది. దీంతో మండల కన్వీనర్ గా ఉన్న అన్వర్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు మక్కాన్సింగ్ ఉత్తర్వులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపియంగా పనిచేస్తానని అన్నారు. తన నియమకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు మరియు శీను బాబుకు తొట్ల తిరుపతి యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి దామోదర్ అంబిరి శ్రీనివాస్, కొలిపాక సుజాత జంగిల్ కుమార్ ఇనగంటి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫీడర్ బ్రేకర్ ప్రారంభం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 30 :** 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని అంబారిపేట, అంతర్గాం ఎక్స్ ప్రెస్ ఫీడర్ లో బుధవారం 11 కేవీ లైన్లను వేరు చేస్తూ నూతన ఫీడర్ బ్రేకర్ ను జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ రాజారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయాలు తగ్గించి వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించడానికి 11 కేవీ లైన్లను వేరు చేస్తూ నూతన ఫీడర్ బ్రేకర్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ సహాయ డివిజనల్ ఇంజనీర్ భూక్య జవహర్ లాల్ నాయక్, చల్ గల్ సెక్షన్ సహాయక ఇంజనీర్ డి. శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖలో అడిషనల్ కమిషనర్లకు సన్మానం



**చురకలు విలేఖరి,కరీంనగర్, జులై,30 :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ లో పనిచేస్తున్న జాయింట్ కమిషనర్లకు అడిషనల్ కమిషన్ లుగా, వి శ్రీనివాస్ రెడ్డి,గీత, వాసవి జగన్నాథం, లావణ్య, సునీత, సముత్య రాణి లకు ప్రభుత్వం రెవెన్యూ ప్రిన్సిపాల్ ఎక్సైజ్ వాణిజ్య పన్నుల శాఖ సెక్రటరీ రజ్వి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కే హరిత అడిషనల్ కమిషనర్లు ప్రమోషన్లు పొందిన వీరందరికీ వారి వారి బాధ్యతలు అప్పగించినారు. అప్పగించిన బాధ్యతలను వారు అడిషనల్ కమిషనర్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారందరికీ ఈరోజు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ వాణిజ్య పన్నుల ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు రహీమత్ తదితరులు ఉద్యోగ సంఘ నాయకులు అందరూ ప్రతి ఒక్కరికి అడిషనల్ కమిషనర్ ప్రమోషన్లు పొంది పదవి బాధ్యతలు చేపట్టిన వారి యొక్క కార్యాలయాలకు వెళ్లి వారందరికీ పుష్ప శాలువాలతో స్వీట్లు తినిపించి ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ పదవిలలో కొనసాగుతున్న మీరందరూ ఉద్యోగుల సంక్షేమం కొరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వారందరినీ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు మా వంతు మేము ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు తప్పకుండా కృషి చేస్తామని వారందరూ హామీ ఇచ్చారు ఈ నెలలో తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘాలను ఏకతాటిపై చేసి ఒక ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ వేయాలని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వి శ్రీనివాస్ రెడ్డికి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రహమతు విజ్ఞప్తి చేశారు తప్పకుండా మనమందరం ఒకటిగా ఉండి వాని తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు మనమందరం ఒకటిగా ఉంది ఈ శాఖలో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కొరకు తప్పకుండా కృషి చేస్తామని మరియు తప్పకుండా తెలంగాణ వాణిజ్య పనుల శాఖలు ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సంఘాన్ని స్థాపిద్దామని,వి శ్రీనివాస్ రెడ్డి అన్నారు

# ఆగస్టు 6న జగిత్యాలకు రానున్న "పద్మ శ్రీ" మంద కృష్ణా మాదిగ

**-వృద్ధుల, వికలాంగు ల మహా గర్జన సన్నాహక సదస్సు విజయవంతం చేయండి**

**-ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై, 30 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం లోని జోగినిపెల్లి గ్రామంలో బుధ వారంసాయంత్రం బి.జె.పి. నాయకులు మాజీ ఉపసర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఎమ్మార్పీఎస్ సిద్ది సురేష్,దూలూరు నరసింహులు,ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆగస్టు 6న ఆసరా పెన్షన్లు పెంపు కొరకు కోరుట్ల, జగిత్యాల, నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు"కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతుల వికలాంగులతో సమావేశం నిర్వ హించారు.ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/- ,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఎ.ఐ. సి.సి.ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగు లకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4శాతం ఉద్యోగాల బర్తి చేయాలి.వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10,లోపు సవరించాలి.ఎస్.ఆర్.డి జి.ఓ. ను తక్షణమే ఇవ్వాలి.డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పిం చాలి, క్యారీ పార్వార్డ్ చేసి ఉద్యోగాలను బర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏలేటి నారాయణ,బద్దం ప్రతాపరెడ్డి, బద్దం పోతున్న, మడిగే రాజు, పద్దం రాజిరెడ్డి, కేలేటి గంగవ్వ, పప్పు అమ్మాయి, కొత్త గంగరాజు, మడిగే చిన్న రాజు, పప్పుల సుశీల, మడిగే అనుష, మడిగే సరిత, మడిగే వారిత, బుచ్చమ్మ, కొంద్ర గంగు బంగారు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల బస్సుల్లో విద్యార్థులను క్షేమంగా ఇండ్లకు చేర్చాలి

**-పెద్దపల్లి డీసీపీ కరుణాకర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 30 :** పాఠశాల విద్యార్థులను వారి ఇండ్లకు చేరేవరకు పూర్తిస్థాయిలో పాఠశాల యజమాన్యం బాధ్యత తీసుకోవాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు.బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్,కళాశాల యజమానులు మరియు బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు కార్యక్రమం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని అడ్డగుంట పల్లి లోని ఆద్య బంకెట్ హాల్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంకి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై పలు ఆదేశాలు, సూచనలు చేశారు.స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు,దించేటప్పుడు నిర్దేశిం చిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.బస్‌లలో ఫస్ట్ ఎయిడ్ కిట్,ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని డీసీపీ పేర్కొన్నారు. మైనర్ కి వాహనం ఇచ్చి ప్రమాదానికి గురి చేసినట్లయితే - మోటార్ వెహికల్ యాక్ట్. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే -3 మోటార్



వెహికల్ యాక్ట్ శిక్ష విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడినట్లయితేశిక్ష అర్హులు అని పేర్కొన్నారు.ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపినట్లు అయితే -196 మోటార్ వెహికల్ యాక్ట్ ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని సీఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ అనూష, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గా ఎస్సై వెంకటేష్ కమాన్పూర్ ఎస్సై ప్రసాద్ రామగిరి ఎస్సై శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్ ముత్తారం ఎస్సై నరేష్, స్కూల్స్ కళాశాల ప్రిన్సిపల్స్ ,డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన నాయకులు



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 30 :** ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ధర్మపురి మున్నూరు కాపు నూతన కమిటీ సభ్యులు బుధవారం ఆహ్వానించారు. మున్నూరు కాపు సంఘ నూతన కమిటీ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్, కార్యవర్గ సభ్యులను దావ వసంత సురేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు రాజేష్ మాజీ అధ్యక్షుడు సంగి ఆనంద్ ఉప అధ్యక్షుడు ముత్తినేని లక్ష్మణ్ కార్యదర్శి పానుగంటి రవి కార్యవర్గ సభ్యులు స్తంబం కాడి మహేష్ తదితరులున్నారు.

## ల్యాబ్ అసోసియేషన్ కార్యవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల,జులై 30 :** జగిత్యాల జిల్లా ల్యాబ్ అసోసియేషన్ కార్యవర్గం ఇటీవలే ఎన్నిక కాగా బుధవారం జగిత్యాల ఐఎంఎ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని వైద్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ అసోసియేషన్ నాయకులు రాజేందర్, కుంటాల రఘు, సాయిరాం, మాజీద్, నక్క సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నం ధాన్యానికి 500రు. బోనస్ చెల్లించాలని బిజెపి రాస్తారోకో



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 30 :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సన్నం ధాన్యానికి 500 బోనస్ చెల్లించాలని రాస్తారోకా చేయడం జరిగింది నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ధాన్యానికి 500 బోనసిస్తానని చెప్పి మాయమాటలు చెప్పి మాట మార్చి సన్నానికి మాత్రమే ఇస్తానని చెప్పి అవి కూడా రైతులు సన్నధాన్యం అమ్మి నాలుగు నెలలు అవుతున్న కూడా ఇంతవరకు రైతుల అకౌంట్లో డబ్బులు జమ కాలేదు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంపీటీసీ ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి లు నంది నరేష్ దాసరి గణేష్ శాగ లక్ష్మణ్ బాల గౌడ్ దాసరి పూర్ణిమ లహరి స్రవంతి తేజస్వి కిరణ్ నాయక్ రవి నాయక్ కమ్మరి ఆంజనేయులు వంగ బాపురెడ్డి కంచర్ల పరశురాములు రంజిత్ వంగల రాజిరెడ్డి మెడిశెట్టి బాలయ్య గడ్డం రవి రవీందర్ నాయక్ సత్యం రెడ్డి గుర్రాల రాజిరెడ్డి కిషన్ బాలకృష్ణ తిరుపతి ప్రకాష్ గణేష్ నాయక్ జవహర్ పరశురాం రెడ్డి చరణ్ గౌడ్ నవీన్ సాగర్ కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొన్నారు.

